ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం, మార్చి 25, 2026



## గ్యాంగ్ ఫైల్స్ నేరాలపై జిల్లా ఎస్పీ కీలక సమీక్ష

### నేరస్తులకు శిక్ష పడేలా పక్కా సాక్ష్యాధారాలు సేకరించాలి



## రైతు కష్టాలు తీరేదెలా?

### రైతు యూరియా కోసం పీకల్లోతు కష్టాల్లో రైతన్నలు





ఎన్ని రుతువులు మారినా ఎన్ని ఉగాదులొచ్చి నా, ఎన్ని పంటకాలాలు మారినా ఏలిన వారి దయలేక యూరియా కష్టాలతోరైతుకన్నీళ్ల సాగు చేస్తున్నాడు. యూరియా కొరత ఉన్నప్పుడు లేన ప్పుడు కూడా రైతు యూరియా కోసం పీకల్లోతు కష్టా ల్లో దిగబడిపోతున్నాడు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో రైతు పంట పొట్టపోసే తరుణంలో యూరియా పంపిణీ లో చిత్రవిచిత్ర అనుభవాలను ఎదుర్కొంటున్నాడు. ఒక పక్క ప్రతి ఎకరాకు వినియోగించే యూరియాను

-మిగతా 2లో..




## కెసిఆర్ దుబారాతో అప్పుల ఊబిలో తెలంగాణ..

### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



కెసిఆర్ దుబారా ఖర్చుతో తెలంగాణాను అప్పుల ఊబిలోకి నెట్టి ఆయన మాత్రం ఫామ్ హౌస్ కి పరిమిత మయ్యారనీ టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భవన్ లో సోమవారం ఒబిసి సెల్ చైర్మన్ గా ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో టిపిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బిజెపి నేతలు

-మిగతా 2లో..

# గ్యాంగ్ ఫైల్స్ నేరాలపై జిల్లా ఎస్పీ కీలక సమీక్ష

కామారెడ్డి ప్రతినిధి మార్చి 24. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, దొంగతనాలు, దోపిడీలు, రాబరీ నేరాలకు సంబంధించిన 'గ్యాంగ్ ఫైల్స్' పై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జిల్లాలో గతంలో నేరాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠాల నేర ప్రవర్తన మరియు సాక్ష్యాధారాల సేకరణ వివరాల గురించి క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, ప్రతి నేరస్తుడి పూర్తి ప్రొఫైల్‌ను పక్కాగా సిద్ధం చేయాలని ఆదేశించారు. వారిపై నిరంతరం నిఘా ఉంచాలని స్పష్టం చేశారు
నేరస్తులకు చట్టపరంగా కఠిన శిక్షలు పడేలా చూడటమే లక్ష్యంగా, పెండింగ్ కేసుల్లో విచారణను వేగవంతం చేయాలని ఎస్పీ సూచించారు. కోర్టులో నిందితుల నేరాన్ని నిరూపించేలా శాస్త్రీయ మరియు సాంకేతిక సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించి, త్వరితగతిన అభియోగపత్రాలను దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా ప్రతీ కేసులో అధికారులు వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, ప్రాపర్టీ రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు.
జిల్లాలో నేరాల నియంత్రణకు గాను 'ఆపరేషన్ కవచ్' ను మరింత బలోపేతం చేయాలని ఎస్పీ నిర్ణయించారు. ఈ మేరకు సబ్ డివిజన్ అధికారులు మరియు సీఐలతో చర్చించి, రాత్రి గస్తీలను ముమ్మరం చేయడం, అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం వంటి కీలక సూచనలు చేశారు. ఆధునిక సాంకేతికతను మరియు సిసి కెమెరాల నిఘాను సమర్థవంతంగా వాడుకుంటూ, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు రాజీ లేకుండా పని చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు.
ఈ సమీక్షా సమావేశంలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, బాన్సువాడ డీఎస్పీ బి. విఠల్ రెడ్డి, వివిధ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, రైటర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# రైతు కష్టాలు తీరేదెలా?

క్రమ బద్ధం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెవినిల్లు కట్టుకుని పోరుతున్నా రైతు లెవరూ వినిపించుకునే పరి స్థితిలో లేరు. అందుచేత యూరియా వాడకం ఏమాత్రం తగ్గలేదు. రైతులుందరికీ ఎరువు ఇవ్వటం ప్రభుత్వాలకు సాధ్యం కావడం లేదు. యూరియా అన్ని రాష్ట్రాలకూ కేటాయించేది, అవసరమైనంత మేరకు సమకూర్చేది కేంద్ర ప్రభుత్వమే. సాగుకవసరమైన అన్ని ఎరువుల సంగతి ఎలా ఉన్నా యూరియా విషయంలో పెద్ద గందరగోళాన్నే ఎదుర్కొంటున్నాడు. ఉభయ రాష్ట్రాల్లోనూ యూరియా పంపిణీ నియంత్రిత విధానాలతోనే జరుగుతుందని పాల కులు వాటినే అనుసరిస్తున్నారు. కొందరు రైతులైతే యూరియా కోసం ఎగబడే పరిస్థితి లేక ఆకాశంకేసి చూస్తూ పరాకుగా నిలబడిపోయి ఉన్నాడు. ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న సాగులో యూరియా వాడకం జరుగుతోంది. వరిసాగులో ప్రతి ఎకరానికి 2,3, బస్తాల యూరియా, మొక్కజొన్న ఎకరానికి 2బస్తాల వరకు, అదే పత్తి పంట అయితే ఎకరాకు 1 నుంచి ఒకటిన్నర బ్యాగుల ఎరువు అవసరమౌతుంది. ప్రస్తుత పరిస్థితులలో రైతుకు ఉన్న భూమి పరిణామాన్ని బట్టి కేటాయింపు లుంటాయి. అంతకన్నా ఎక్కువ ఎరువు వాడితే దిగుమతులు అధికమౌతాయన్న యోచనతో రైతులు అధికమో తాదులో యూరియా వినియోగించటం పరిపాటే. అయినా సత్ఫలితాలు సాధించిన సందర్భాలు బహుతక్కువ.

ఇరురాష్ట్రాల్లోనూ ఇప్పుడు యూరియా తదితర వివరా లన్నీ వెర్ల్యాండ్ రికార్డుల ఆధారంగా కేటాయిస్తారు. ఆ మేరకే సహకార సంఘాల నుండి రైతు(ఖ్రీుతీఎవతీ)లు కొనుక్కొని తీసుకెళ్తారు. రైతాంగం సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపుతున్నట్లు కొన్ని అంకెలను కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నా వీటన్నిటిలోనూ అణుమాత్రం పొంతన కుదరదు. యూరియా వినియోగం తగ్గించాలని, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఇచ్చినాఏమాత్రం ఫలితం దక్క డం లేదు. మామూలుగా చెపితే రైతులు విశ్వసించడం లేదన్నఅభిప్రాయంతో యూరియా బ్యాగ్కు తగు ప్రోత్సా హకం కూడా అందిస్తోంది. నానో యూరియా వినియోగిం చాలంటే రైతుకి ఎన్నో సందేహాలు ఉన్నాయి. రబీ సీజన్ లో యూరియా తెచ్చుకోవడానికి తెలంగాణలో రైతు లు చాలా ఇబ్బంది పడ్డారు. తెలంగాణలో ప్రతి రైతు తమకు కావాల్సిన యూరియా బుక్ చేసుకోవడంలో ప్రభుత్వం పెట్టిన 'యాప్' సరిగా పనిచేయకపోవడం, యాప్లో తమ పేర్లు నమోదుకు రైతులదగ్గర స్మార్ట్ఫోన్ లు లేక సమస్యలనెదుర్కొన్నారు. సరుకు తీసుకుని ఇంటికి చేర్చుకోవడం మరో యజ్ఞంలా రైతు నానాయాతన పడ్తు న్నాడు. ఒకే రైతుకు కొద్దిదూర ప్రదేశాల్లో వ్యవసాయ క్షేత్రాలున్నప్పుడు అదే రైతు రెండు ప్రాంతాలకూ వెళ్లి యూరియా తీసుకోవాల్సి వస్తేమరీ ఇబ్బంది. ఆంధ్రప్రదేశ్ లో యూరియా వ్యవహారం మరోలా నడుస్తోంది. రైతుకు యూరియా బస్తా కొనుగోలులో మరో పోషక ఎరువుల బస్తాను లింకుపెట్టి ఇస్తున్నారు. నిజానికి వీటిని క్రమ బద్ధం చేసే ప్రణాళికలు ప్రభుత్వం వద్ద ఏమీలేవు.

తాజా పరిస్థితుల రీత్యారేపొచ్చే వానాకాలం సీజన్లో యూరియా పంపిణీ మరింత కష మౌతుందని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికీ సంకేతాలు పంపింది. సర్మెట సభలో తెలంగాణ ముఖ్యమంత్రి యూరియా విషయంలో రైతాంగానికి కొన్ని స్పష్టమైన సూచనలు కూడా చేశారు. వచ్చే సీజన్కు యూరియా కొరత రాబోతోందని నానో యూరియా వైపు మారాలని రైతాంగాన్ని కోరారు. యూరియా సరఫరాలో తమ బాధ్యతలను తప్పించుకుంటారని అని అనుకోలేం. గత మూడు సీజన్లుగా యూరియా, తదితర ఎరువుల కొరతను ఎదుర్కొంటున్నందున రేపటి ఖరీఫ్ సీజన్కు రైతు(ఖ్రీుతీఎవతీ)ను సమాయత్తపరచడన్నమాట. యూరియా విదేశాల నుంచి రావాలి. కానీ పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కార ణంగా ఎరువులతో రావాల్సిన నౌకల కదలిక నెమ్మదిం చింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎరువుల కొరత రాకుండా ప్రభుత్వాలు కొత్తప్రణాళికలు వేయాల్సిందే. తెలంగాణలో ని రామగుండం ఫాక్టరీలో ఎరువుల ఉత్పత్తిని పెంచాలని కేంద్రం నిర్ణయించినా, ఇక్కడ తయారైన ఎరువులు ఈ ప్రాంత వినియోగానికే అన్న విధానం ఏదీ అమలులో లేదు. ఈప్రాంత ఉత్పత్తులు ఏ రాష్ట్రానికైనాపంపేందుకు వీలుంది. అందుకే రామగుండం యూరియాను తెలంగాణ అవసరాలకే ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు ముఖ్య మంత్రి ప్రసంగ సారాంశంలో ప్రధానాంశంగా ఉంది. వానాకాలం ప్రారంభానికి ముందు తెలంగాణలో 50వేల టన్నులు కూడా నిల్వఉండే అవకాశంలేదని ఆశాఖమంత్రే స్వయంగా తెలిపారు. రాబోయే సీజన్లో తెలంగాణ అవ సరాలకు 10లక్షల టన్నులు అవసరముంటుంది. సీజన్లో ప్రతినెలా రెండేసి లక్షల టన్నుల యూరియా సరఫరా చే యాలని మంత్రి ప్రధానికి రాసినలేఖలో కోరారు. గతంలో చేదు అనుభవాలు చవిచూసిన తెలంగాణ రైతాంగానికి ఈ యేడాది మరిన్ని చేదు అనుభవాలు చవిచూడాల్సి వస్తుంద న్న భయంఉంది. పాత అనుభవాలు, కొత్తకష్టాల అంచనాలతో యూరియా సరఫరాకు సరికొత్త ప్రణాళికలతో ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నప్పుడే రైతుకు మేలు.

# కెసిఆర్ దుబారాతో అప్పుల ఊబిలో తెలంగాణ..

బిసి వ్యతిరేకులనీ ఆయన ఆరోపించారు.

బిసిల్లో ఐక్యత లోపం ఉంటే ఏదైనా సాధిస్తామని భవిష్యత్లో కాంగ్రెస్ పార్టీ లో బిసి ముఖ్యమంత్రి అవుతారనీ ధీమా చెప్పవచ్చుకానీ బిఆర్ఎస్ బిజెపిలో బిసిలు ముఖ్యమంత్రి కాలేరని ఆయన అన్నారు. బిసి ముఖ్య మంత్రి అవుతారని బిజెపి అధ్యక్షులు రామచందర్రావు, బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్కు చెప్పే దమ్ముందా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 65 శాతం బిసిలకు చైర్మన్ పదవులు ఇచ్చామని 60 శాతం ఎస్సీ, ఎస్టీలకు, బిసి లకు డిసిసి అధ్యక్ష పదవులు, 67 శాతం బిసి సర్పంచ్లను గెలుపించుకున్నామనీ వివరించారు.

బీజేపీ నేతలపై విమర్శలు

దేవుళ్ళ పేర్లు చెప్పడం తప్ప బండి సంజయ్ కి బిసి లు గుర్తు రారనీ అన్నారు. దమ్ములేని దద్దమ్మలు తెలంగాణ నుంచి బిజెపి ఎంపిలుగా ఉన్నారనీ నిందించారు. కుల సర్వే తో దేశానికి రోల్ మోడల్ తెలంగాణ అయినదనీ తెలిపారు. వీర్లపల్లి శంకర్ నేతృత్వంలోనీ ఒబిసి మరింత పార్టీ బలోపేతం అవుతుందని ఆకాంక్షను వ్యకతనంచేశారు.. 100 సీట్లతో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమనీధీమా వ్యక్తంచేశారు. ప్రతి పోరాటంలో బిసిల పాత్ర అధికమని చెప్పారు. బిసిలు ఏకమై కాంగ్రెస్ పార్ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. తెలంగాణ సమాచారం

ఎవరెంతో వారికంత వాటా రాహుల్ గాంధీ నినాదానికి అనుగుణంగా స్థానికా సంస్థల ఎన్నికల్లో సీట్లు ఇచ్చామని తెలిపారు. తెలంగాణలో సన్న బియ్యం కార్యక్రమం చరిత్రాత కమని అభివర్ణించారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో బియ్యం దోపిడీ జరిగిందనీ చెప్పారు. వచే ఎన్నికల నాటికి డిలిమిటెషన్ అయితే 140 పైగా సీట్లు గెలుస్తామనీ అన్నారు. బిసి లకు 42 శాతం డిక్లరేషన్ ప్రకటించి చట్టం చేశామనీ గవర్నర్ దగ్గర ఎందుకు పెండింగ్ ఉందో బిజెపి నేతలు సమాధానం చెప్పాలనీ అన్నారు. ఎనో రాష్ట్రాలకు బిసి ముఖ్యమంత్రులు, గవర్నర అందించిన పార్టీ కాంగ్రెస్ అని స్వోత్కర్షలు చెప్పుకొన్నారు. బిసిలకు న్యాయం ఖర్గే రాహుల్ గాంధీ సోనియా గాంధీ, సీఎం రేవంత్ నేతృత్వంలో మాత్రమే సాధ్యమనీ అన్నారు.

## ఐదేళ్ల చిన్నారిపై ఇద్దరు మైనర్ల లైంగిక దాడి



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం ప్రాంతంలో అత్యంత బాధాకరమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నెల 22వ తేదీన తన ఇంటి వద్ద ఆడుకుంటున్న ఐదేళ్ల చిన్నారిని ఇద్దరు బాలురు ప్రలోభపెట్టి సమీపంలోని పార్కుకు తీసుకెళ్లారు. అక్కడ ఆ చిన్నారిపై వారు లైంగిక దాడికి పాల్పడటంతో ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం రేగింది. ప్రస్తుతం ఈ విషయం స్థానికంగా అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.
అస్వస్థతకు గురైన చిన్నారి.. బయటపడ్డ నిజం
ఈ దారుణం జరిగిన తర్వాత చిన్నారి తీవ్ర అస్వస్థతకు గురవడంతో తల్లిదండ్రులు వెంటనే గమనించారు. చిన్నారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా, వైద్య పరీక్షల్లో అసలు విషయం బయటపడింది. ఆ బాలురు చేసిన పని వల్ల బాలిక అనారోగ్యానికి గురైందని తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. తక్షణమే వారు పోలీసులను ఆశ్రయించి జరిగిన దారుణంపై ఫిర్యాదు చేశారు.
నిందితులపై పోక్సో కేసు నమోదు
బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు (ౌశీశ్రీఱషవ) రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. ఇద్దరు మైనర్ బాలురపై పోక్సో (ూూజుూ) చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం అందుతోంది. చిన్నారికి మెరుగైన వైద్యం అందిస్తూ, నిందితులపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులు విచారణను ముమ్మరం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# రుద్రూర్‌లో భారీ రోడ్డు ప్రమాదం - 108 సేవలపై ప్రశంసలు

**బాన్సువాడ ఆర్‌సి, మార్చి 24 (ప్రజా జ్యోతి)**

రుద్రూర్ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన భారీ రోడ్డు ప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. ప్రధాన రహదారిపై హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు (టీజీ 16 జెడ్ 0102) ఎదురుగా వస్తున్న డంపర్ లారీ (టీఎస్ 22 ౨3348)ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 21 మందికి గాయాలు కాగా, లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. అతని రెండు కాళ్లు విరగడంతో పాటు పలువురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే 108 పోతంగల్ , కోటగిరి బోధన్ అంబులెన్సులు హుట హుటిన సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించాయి. వేగంగా స్పందించి ప్రాణాలను కాపాడిన 108 సిబ్బందిని గ్రామస్థులు అభినందించారు.

ఆర్టీసీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా, బస్సులో ఉన్న సిబ్బంది సమద్‌కు దంతాలు విరిగిపోవడంతో మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సందర్శించి ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని, జెసిబి సహాయంతో ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తరలించారు.ఈ సందర్భంగా



బోధన్ డిపో మేనేజర్ విష్ణు కూడా సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ అధికారులు శ్రీనివాస్, విజయ్ బాబు తదితరులు సంఘటన వద్ద పర్యవేక్షణ చేపట్టారు.ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలిరావాలి : మురళి గౌడ్



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 24. (ప్రజాజ్యోతి)**

శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ ఆత్మ బలిదాన దివస్ కార్యక్రమానికి గౌడ సోదరులు తరలిరావాలని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మురళి గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 2వ తేదీన ఢిల్లీలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 316వ ఆత్మ బలిదాన దివస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గౌడ సోదరులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు శేఖర్ గౌడ్, ఎల్లాడి యూత్ ఇంచార్జ్ ప్రశాంత్ గౌడ్ దేవేందర్ గౌడ్, సర్దార్ భూపతి గౌడ్, సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో చాకచక్యం

**- దొంగలను పట్టుకున్న క్రైమ్ బీట్ సిబ్బందికి ఎస్పీ ప్రశంసలు**
**-రాత్రి గస్తీ మరింత కఠినం... నేరాలకు కట్టడి ఖాయం!**
**- జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర**

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 24. (ప్రజాజ్యోతి)**

23/24.03.2026 రాత్రి సమయంలో కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివేకానంద కాలనీలో క్రైమ్ బీట్ సిబ్బంది ఎం. ప్రశాంత్ రెడ్డి, టి. నర్సింలు హోంగార్డ్ గస్తీ నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో బైక్‌పై అనుమానాస్పదంగా వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను గమనించిన సిబ్బంది వారిని వెంబడించి ఆపి విచారించారు. వారి వద్ద ఉన్న లేడీస్ని గమనించి బ్యాగు గురించి అడగగా నిందితులు సరైన సమాధానం చెప్పలేకపోయారు. దీంతో అనుమానం వచ్చిన సిబ్బంది తక్షణమే వారిని అదుపులోకి తీసుకుని బ్యాగును తనిఖీ చేయగా, అందులో ఒక మొబైల్ ఫోన్ లభించింది.సరిగ్గా అదే సమయంలో నిందితుల వద్ద దొరికిన మొబైల్ ఫోన్‌కు కాల్ రావడంతో, క్రైమ్ బీట్ సిబ్బంది చాకచక్యంగా ఆ కాల్‌ను స్వీకరించి మాట్లాడారు. అవతలి వైపు నుండి ఒక మహిళ ఎంతో ఆవేదనతో "సార్, నా బ్యాగును దొంగలు ఎత్తుకెళ్లారు, ఆ మొబైల్ నాదే సార్" అని వివరించింది. తాము పోలీసులమని ఆమెకు ధైర్యం చెప్పిన సిబ్బంది, బాదితురాలు వివరాలు సేకరించగా.. బాదితురాలు కామారెడ్డి బస్టాండ్‌లో ఉన్న సమయంలో తన పక్కన ఉన్న బ్యాగును నిందితులు దొంగిలించినట్లు తేలింది. సిబ్బంది వెంటనే నిందితులను పట్టుకుని, వారిని పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండి, సమయస్ఫూర్తితో దొంగలను పట్టుకుని




బాధితురాలికి న్యాయం చేసిన క్రైమ్ బీట్ సిబ్బంది ఎం. ప్రశాంత్ రెడ్డి మరియు హోంగార్డ్ నర్సింలును జిల్లా ఎస్పీ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయానికి పిలిపించారు. వారి విధినిబద్ధతను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారికి నగదు పురస్కారాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రాత్రి సమయాల్లో గస్తీ ముమ్మరం చేయడం వల్ల నేరాలను కొంత మేర అరికట్టవచ్చని, ప్రజల ఆస్తిపాస్తుల రక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ఇలాంటి అంకితభావం ఇతర సిబ్బందికి ఆదర్శమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, బాన్సువాడ డీఎస్పీ బి. విఠల్ రెడ్డి, వివిధ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, రైటర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారి




**కామారెడ్డి ప్రతినిధి మార్చి 24. (ప్రజాజ్యోతి)**

మంగళవారం ఫుడ్ సేఫ్టీ డిజిగేటెడ్ ఆఫీసర్ బి.శిరిష (కామారెడ్డి), ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జి.విక్రం (కామారెడ్డి) లు కామారెడ్డి బస్ స్టాండ్ సమీపంలోని ఫాస్ట్ ఫూడ్ సెంటర్లను తనిఖీ చేశారు. పరిశుభ్రత లోపించడం, కృత్రిమ రంగులు వాడుతున్నందుకు హోటల్ యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఆరోగ్యానికి హానికరమైన కృత్రిమ రంగులు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవద్దని ప్రజలకు సూచించారు.

# కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 24. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం భవానీపేట గ్రామానికి చెందిన నర్సా గౌడ్ కుమారుడు అరవింద్ గౌడ్ అనారోగ్యంతో బాధ పడుతూ ఆపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ళ ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగ వెంటనే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో



మాట్లాడి నర్సాగౌడ్ కుమారుడు అరవింద్ గౌడ్ కి ప్రభుత్వ తరపు నుండి చికిత్స నిమిత్తం 2,50,000/- రూపాయలు ఎల్. ఓ. సి ఇవ్వడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి అరవింద్ గౌడ్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

# రాజకీయ ఎదుగుదలతోనే సామాజిక గుర్తింపు

**- వైశ్యులకు రాజకీయ చైతన్యం అవసరం**
**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్**

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 24. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి భగవతి ఆలయంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో రాజకీయ పదవులను పొందిన ఆర్యవైశ్యులను సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజకీయ ఎదుగుదలతోనే వైశ్యులకు సామాజిక గుర్తింపు లభిస్తుందని,ఐక్యమత్యంగా ముందుకు కదిలినప్పుడే వైశ్య సమాజానికి రాజకీయ గుర్తింపు ఏర్పడుతుందని అన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుగా నియామకమైన గంప ప్రసాద్, పాత దివ్య,వలిపిశెట్టి భాస్కర్ లను సన్మానించడం జరిగింది. పదవులను పొందడం గొప్పదనం కాదని ఆ పదవికి తగిన న్యాయం చేయాలని వైశ్య సమాజంతో పాటు సామాజిక సేవలో భాగస్వాములుగా నిలిచి గుర్తింపును పొందాలని సూచించారు.ఆలయంలో ఐవిఎఫ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్, ఉపాధ్యక్షులు కొత్త బీమ్ రాజ్, మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుక్క రజని, చిలువేరి శ్రీదేవి,ఉపాధ్యక్షులు కస్వ లలిత దొంతి,అర్చన జిల్లా,మురికి సౌమ్య,ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్,ప్రధాన కార్యదర్శి ఎర్రం విజయ్ కుమార్,కోశాధికారి నంగునూరి కాశీనాథం,సలహాదారులు రాజూరి మనోహర్,జిల్లా పిఆర్వో కొత్త సంఘరాజు,దోమకొండ శ్రీనివాస్,మురికి సంపత్ లు పాల్గొనడం జరిగింది.



# గర్గుల్‌లో ఉచిత మెడికల్ క్యాంపు

**-సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజలకు విశేష సేవలు**

**-ఆరోగ్యంపై అవగాహన పెంపుకు వైద్యుల సూచనలు**

**-గ్రామ ప్రజల భారీ స్పందన**



**కామారెడ్డి రూరల్, మార్చి 24 (ప్రజా జ్యోతి):**

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో గర్గుల్ గ్రామంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు అత్యంత విజయవంతంగా నిలిచింది. హైదరాబాద్‌కు చెందిన మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారింది.ప్రజల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపర్చాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ క్యాంపులో ఉదయం నుంచే గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం మధ్యాహ్నం 2:00 గంటల వరకు కొనసాగి వందలాది మంది ప్రజలకు వైద్య సేవలు అందించింది. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై క్యాంపును ప్రారంభించి, ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించే అవసరాన్ని వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలు తరచూ పట్టించుకోకుండా వదిలేయడం వల్ల అవి తీవ్రమవుతున్నాయని, అందుకే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను గ్రామ స్థాయిలో నిర్వహించడం చాలా అవసరమని పేర్కొన్నారు. ప్రజలు చిన్న సమస్యలనే పెద్ద వ్యాధులుగా మారకముందే వైద్యులను సంప్రదించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.క్యాంపులో అనుభవజ్ఞులైన నిపుణుల బృందం పాల్గొని గ్రామ ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించింది. బీపీ, షుగర్ వంటి ప్రాథమిక పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతో పాటు ప్రతి ఒక్కరి ఆరోగ్య స్థితిని సమగ్రంగా పరిశీలించారు.వయోవృద్ధులు ఎక్కువగా ఎదుర్కొనే మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, కీళ్ల సమస్యలకు ప్రత్యేక చికిత్సలు అందించారు.

అలాగే దగ్గు, దమ్ము, జ్వరం, తలనొప్పి, అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఆకలి లేకపోవడం, సర్ది, చర్మ వ్యాధులు వంటి అనేక సమస్యలకు సంబంధించిన చికిత్సలు అందించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా సలహాలు ఇచ్చి, సరైన చికిత్స పద్ధతులను వివరించారు.ఈ క్యాంపులో చిన్నపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. పిల్లల్లో సాధారణంగా కనిపించే పోషకాహార లోపాలు, జ్వరాలు, జలుబు వంటి సమస్యలకు చికిత్సలు అందించారు. అలాగే రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు, యువతులకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన ఔషధాలు పంపిణీ చేశారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు వైద్యులు ప్రత్యేక సూచనలు చేశారు.వైద్యుల బృందం అవసరమైతే రక్తపరీక్షలు, ఎక్స్‌రేలు, స్కానింగ్‌లు చేయించుకోవాలని సూచిస్తూ, కొన్ని తీవ్రమైన కేసులను గుర్తించి తదుపరి పరీక్షల కోసం ఆసుపత్రికి రిఫర్ చేశారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి ఆధునిక పరీక్షలు అవసరమైన రోగులను ఎంపిక చేసి, వారికి ఆసుపత్రిలో ఉచితంగా సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అవసరమైన



శస్త్రచికిత్సలు కూడా ఉచితంగా నిర్వహించే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య అవగాహనపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సమతుల్య ఆహారం, వ్యాయామం, నీటి వినియోగం, కాలానుగుణ వ్యాధుల నివారణ వంటి అంశాలపై వైద్యులు ప్రజలకు విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా వేసవి కాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.

గ్రామంలో ఈ క్యాంపు నిర్వహించడంలో గ్రామపంచాయతీ ముఖ్య పాత్ర పోషించింది. గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది. గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల నాయకులు, యువకులు, స్వచ్ఛంద సేవకులు చురుకుగా పాల్గొని క్యాంపు నిర్వహణలో సహకరించారు.క్యాంపుకు హాజరైన గ్రామ ప్రజలు ఉచితంగా అందించిన వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఇలాంటి సేవలు మరింతగా అందించాలని కోరారు. చాలా మంది రోగులు తమ ఆరోగ్య సమస్యలకు తక్షణ పరిష్కారం లభించడంతో సంతోషం వ్యక్తం చేశారు.మొత్తంగా గర్గుల్ గ్రామంలో నిర్వహించిన ఈ ఉచిత మెడికల్ క్యాంపు గ్రామ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో ఒక మైలురాయిగా నిలిచింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ కృషి చేస్తుందని సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్ ఉపసర్పంచ్ ప్రవీణ్ మాజీ సర్పంచ్ రవితేజ, నర్సింలు లింబాద్రి వార్డు సభ్యులు శ్యామ్ రాజేష్ రెడ్డి గ్రామస్థులు యేగొండ, తిరుపతి,మహేష్ , చాంద్ పాషా మధుసూధన్ తధితరులు పాల్గొనారు

## తిప్పారం తండాలో నీటి సమస్యపై తహసీల్దార్, ఎంపిడిఓ వినతి





**గాంధారి, మార్చి 24 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం తిప్పారం తండా గ్రామ ప్రజలు తమ గ్రామంలో నెలకొన్న దీర్ఘకాలిక నీటి సమస్య పరిష్కారం కోసం మంగళవారం మండల తహసీల్దార్ రేణుక చౌహాన్, ఎంపీడీవో రాజేశ్వర్‌లకు వినతి పత్రం అందజేశారు .గ్రామస్తులు గత కొన్ని సంవత్సరాలుగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నామని, దీనికి శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరారు. సమస్య తీవ్రతను వివరించిన గ్రామ ప్రజల విజ్ఞప్తిపై అధికారులు సానుకూలంగా స్పందించి, సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగారాం, మాజీ సర్పంచ్ బిషన్ నాయక్, ఉపసర్పంచ్ మంజ గోపాల్, టికారాం నాయక్, బీర్మల్ నాయక్, ఉపాధ్యాయులు పెంటయ్య, బస్సితాన్ సింగ్, గులాబ్ సింగ్, గోపాల్, రామచంద్, సర్జన్, రవీందర్, జగ్గు, సురేందర్, ప్రకాష్, ఈశ్వర్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధి అంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




**డోంగ్లి మండలం మార్చి 24 (ప్రజాజ్యోతి)**

డోంగ్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు.డోంగ్లి మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీలేఖ మాట్లాడుతూ.. టీబీ అంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ నిర్ధారణ పరీక్షలతో పాటు వైద్య చికిత్సలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. టీబీ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఆమె వివరించారు.

## కాలభైరవ స్వామికి సింధూర పూజలు

**రామారెడ్డి మార్చ్ 24 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని పవిత్రమైన పుణ్యక్షేత్రం ఈసన్నపల్లి-రామారెడ్డి గ్రామాలలో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి వారికి మంగళవారం సందర్భంగా ప్రత్యేక సింధూర పూజలు నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. తదుపరి మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు రామచంద్రం, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, పూజారి శ్రీనివాస్ శర్మ, మణిశర్మ, సహాయకులు నాగరాజు, భరత్, రెన్నోవేషన్ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## గాంధారిలో లేబర్ టర్నోవర్‌పై అధికారుల సమీక్ష సమావేశం




**గాంధారి, మార్చి 23 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో మంగళవారం జిల్లా డీఆర్‌డీఓ సురేందర్ (మండల ప్రత్యేక అధికారి) ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో లేబర్ టర్నోవర్ అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో సరిపడా లేబర్ హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో కార్మికుల కొరత లేకుండా చూసి, అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పనుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ రాజేశ్వర్, ఈసీ మధు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# గర్గుల్ గ్రామాన్ని సందర్శించిన డిపిఓకు స్వాగతం

## పంచాయతీ ఆధ్వర్యంలో సన్మానం



**కామారెడ్డి రూరల్, మార్చి 24 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) ఈరోజు సందర్శించారు. ఈ సందర్భంగా గర్గుల్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో డిపిఓకు ఘన స్వాగతం పలుకుతూ సన్మానం నిర్వహించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.డిపిఓ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. ముఖ్యంగా గ్రామ పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, పంచాయతీ పరిధిలో జరుగుతున్న సంక్షేమ పథకాల అమలు, పల్లె ప్రగతి పనులపై అధికారులతో చర్చించారు. గ్రామంలో చేపడుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సూచనలు చేశారు. గ్రామ ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే స్థిరమైన పురోగతి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకుంటూ, గర్గుల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.
ఉపసర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా పంచాయతీ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. మాజీ సర్పంచ్ రవితేజ, నాయకులు నర్సింలు, లింబాద్రి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్యామ్, రాజేష్ రెడ్డి, అలాగే గ్రామస్థులు యేగొండ, తిరుపతి, మహేష్, చాంద్ పాషా, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు. డిపిఓ సందర్శన గ్రామ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపగా, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్థులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# నిజాంసాగర్‌లో ఇసుక అక్రమ రవాణా ఆరోపణలు

**నిజాంసాగర్ మార్చి 24 ప్రజా జ్యోతి**
నిజాంసాగర్ మండలంలో ఇసుక అక్రమ రవాణా మరింత ఉధృతమవుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ పథకం కింద నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక సరఫరా లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారికంగా అందాల్సిన ఇసుక అందకపోవడంతో నిర్మాణ పనులు ఆగిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని లబ్ధిదారులు చెబుతున్నారు.ఇదే సమయంలో, అర్హతలేని వ్యక్తులకు మాత్రం భారీగా ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు మధ్యవర్తులు మరియు ఇసుక మాఫియా కలిసి అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తున్నారని సమాచారం.ఈ అక్రమ వ్యవహారాల వెనుక కొంతమంది అధికారుల సహకారం ఉందనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణలో లోపాల వల్లే ఈ పరిస్థితి నెలకొన్నదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఇసుక దందా కారణంగా పర్యావరణానికి కూడా నష్టం జరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



ఇలాంటి పరిస్థితుల్లో అక్రమ ఇసుక రవాణాపై వెంటనే సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, నిజమైన లబ్ధిదారులకు ఇసుక అందేలా పారదర్శక విధానాలు అమలు చేయాలని కోరుతున్నారు.

# ప్రపంచ జల దినోత్సవం.. నీటి సంరక్షణ మన బాధ్యత

**-నీటి లభ్యత నీటి పొదుపు కాపాడితే భవిష్యత్తును కాపాడినట్లే**
**-జిల్లా భూగర్భ జల సంచాలకులు సతీష్ యాదవ్. సూచన**



**సదాశివనగర్, మార్చి 24(ప్రజాజ్యోతి)**
మండలం లోని తీర్మాన్ పల్లి గ్రామంలో నీటి ప్రాధాన్యతను,నీటి వనరులను పరిరక్షించాల్సిన అవసరాలను ప్రజలకు ప్రపంచ జల దినోత్సవం అవగాహన సదస్సు నిర్వహించినట్లు మండల ప్రజా పరిషత్ అధికారి సంతోష్ కుమార్. తెలిపారు.నీటి లభ్యత నీటి వినియోగం నీటి పొదుపు పై భూగర్భ జల పెంపుదల జిల్లా భూగర్భ జల సంచాలకులు సతీష్ యాదవ్. మాట్లాడుతూ భూమిపై ఉన్న ప్రతి జీవికి అత్యవసరం నీరు మన రోజువారి దినచర్యలో నీరు కీలక పాత్ర పోషిస్తుంది త్రాగుటకు వ్యవసాయ పనులకు పరిశ్రమలకు పరిశు భ్రతకు నీరు అవసరం కానీ నీటి కొరత ప్రపంచవ్యాప్తంగా పెరుగుతుంది జనాభా పెరుగుదల అడవుల నరికివేత వలన వర్షపాతం తగ్గుతుంది నీటి సమస్య మన అందరి బాధ్యత అన్నారు ప్రజలు ఇంటి ఆవరణలో మొక్కలు పెంచడం పొలాల గట్లపై మొక్కలను పెంచడం ద్వారా మేఘవృత్తమై వర్షాలు పడే అవకాశం ఉంటుంది ప్రజలు ప్రతి ఒక్కరు చొప్పున రెండు మొక్కలు తప్పకుండా నాటాలి అప్పుడే నీటి సమస్య ఉండదన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధికారి సంతోష్ కుమార్. మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో నీటి సంరక్షణపై చేపట్టదలచిన పనుల గురించి,నీరు ఏ విధంగా భూగర్భ జలం పెంపొందుతుంది ప్రజలకు వన్యప్రాణులకు నీరు ఎంతగానో అవసరం కావున నీటి సంరక్షణపై ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు వివరించారు. నీటి ప్రతిజ్ఞ కూలీలతో పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాల్ సింగ్. ఏపీవో శ్రీనివాస్. పంచాయతీ కార్యదర్శులు ఇంతియాజ్. స్రవంతి. ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు రమేష్. జగదీశ్వర్ రెడ్డి. ఫీల్డ్ అసిస్టెంట్లు బాల్ రెడ్డి. రాములు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం!

**-అవును! మనం టీబీని నిర్మూలించగలం అనే నినాదంతో సదస్సును చేపట్టారు.**
**-ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ హరీష్ గౌడ్.**



**సదాశివనగర్, మార్చి 24 (ప్రజాజ్యోతి)**
క్షయ వ్యాధి నిర్మూలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, సదాశివనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హరీష్ గౌడ్. అన్నారు. మంగళవారంసదాశివనగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ హరీష్ గౌడ్. ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన (అవును! మనం టీబీని నిర్మూలించగలం) అనే నినాదంతో ఈ సదస్సును చేపట్టారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ!టీబీ అనేది ప్రాణాంతక వ్యాధి కాదని, అన్నారు.ప్రజల్లో అవగాహన, సరైన చికిత్స ఉంటే దీనిని సమాజం నుండి పూర్తిగా తరిమికొట్టవచ్చుని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని కోరారు. క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. క్షయవ్యాధి నిర్మూలనపై గ్రామాలతో పాటు,గిరిజన తండాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. క్షయ వ్యాధిపై సదాశివనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు సబ్ సెంటర్స్ లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిని బెదిరించి నగదు చోరీ

## -ఇద్దరు నిందితుల అరెస్టు

**రామారెడ్డి మార్చ్ 24 (ప్రజాజ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని రెడ్డి పెట్ గ్రామానికి చెందిన గడిల బైరయ్య తండ్రి ముకుందం,వడ్లూరు గ్రామానికి చెందిన కల్లూరు పరువయ్య తండ్రి లక్ష్మయ్య లు కలిసి ఈనెల 22/3/26 న మాచారెడ్డి మండల చౌరస్తా ప్రాంతంలో అడిగే రాజవ్వ భర్త బాలయ్య (62) కులం ముదిరాజ్ తన ఇంటి నుండి చౌరస్తాకు బ్యాగు కొనుగోలుకు వచ్చి తిరిగి ఆమె ఇంటికి వెళ్తున్న సమయంలో పై ఇద్దరు వ్యక్తులు ఆమెను చూసి ఆమె దగ్గరికి వెళ్లి వారు వచ్చిన బైకును ఆమె దగ్గర ఆపి ఆమెను బలవంతంగా నీ దగ్గర డబ్బులు ఉంటే ఇవ్వు లేదంటే చంపేస్తాము అని బెదిరించి,బాధితురాలు వద్ద నుండి 5000/- రూపాయలు బలవంతంగా తీసుకొని అదే బైకు పై అక్కడి నుండి పారిపోయినారు ఇట్టి విషయం లో ఫిర్యాదురాలైన రాజవ్వ 23/3/26 రోజున మాచారెడ్డి పి ఎస్ నందు ఫిర్యాదు ఇవ్వగా ఇట్టి విషయంలో కేసు నమోదు చేసి వ్యక్తులను పట్టుకొని మంగళవారం కోర్టు నందు హాజరు పరిచయం జరిగింది. వారి దగ్గర నుండి 3000/- రూపాయలు రికవరీ,బైకు, ఒక సెల్ ఫోన్, రికవరీ చేయడం జరిగింది. అని ఎస్సై తెలపడం జరిగింది.



## క్యాసంపల్లి తండా నుంచి మహారాష్ట్రకు బయలుదేరిన లంబడ మాలదారులు

### – భక్తి శ్రద్ధలతో మాల విరమణ యాత్ర

**కామారెడ్డి రూరల్, మార్చి 24 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామానికి చెందిన లంబడ మాలదారులు మహారాష్ట్ర రాష్ట్రంలోని ప్రసిద్ధ ఆలయానికి మాల విరమణ కార్యక్రమం కోసం ఘనంగా బయలుదేరారు. ఈ సందర్భంగా తండా గ్రామం మొత్తం భక్తి మయంగా మారి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.
లంబడ మాలదారులు నిర్దిష్ట కాలం పాటు కఠిన నియమ నిష్ఠలతో దీక్ష ఆచరించిన అనంతరం, మహారాష్ట్రలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాల విరమణ చేయడం సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ పవిత్ర యాత్రకు క్యాసంపల్లి తండాకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రయాణం ప్రారంభించారు.యాత్రకు ముందుగా తండాలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు మాలదారులకు ఆశీర్వాదాలు అందజేస్తూ హారతులు ఇచ్చి ఘనంగా వీడ్కోలు పలికారు. మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద ఎత్తున హాజరై భక్తి పరవశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ, లంబడ మాలదారులు తమ సంప్రదాయాలను కాపాడుకుంటూ ఇలాంటి పవిత్ర యాత్రలు నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. తండా ప్రజల ఐక్యత, భక్తి భావం ఈ కార్యక్రమం ద్వారా స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. మాలదారుల యాత్ర విజయవంతంగా పూర్తై వారు సుఖశాంతులతో



తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొని మాలదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తండా ప్రజలు భారీ సంఖ్యలో హాజరై యాత్రను ఘనంగా ప్రారంభించారు.లంబడ మాలదారుల ఈ యాత్ర తండాలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు, సంప్రదాయాల పరిరక్షణకు నిదర్శనంగా నిలిచింది. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించి, సంస్కృతి విలువలను తరతరాలకు అందించేలా చేస్తున్నాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

## 5 లక్షల 5వేలు పలికిన గోపాల్ పెట్ తైబజారు



**నాగిరెడ్డిపేట్,మార్చి24(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలో గల గోపాల్ పెట్ గ్రామా పంచాయితీ తైబజార్ కు మంగళవారం గ్రామా సర్పంచ్ వంశీకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. గ్రామా పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేలం పాటలో పలువురు వ్యాపారులు వేలంలో పాల్గొన్నారు.గోపాల్ పెట్ గ్రామానికి చెందిన ఇమాంసాబ్ రూ.5 లక్షల 5వేలుకు వేలం పాటలో తైబజార్‌ను దక్కించుకున్నట్లు పంచాయితీ కార్యదర్శి రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది,వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నేలకొరిగిన మొక్కజొన్న



**సదాశివనగర్, మార్చి 24 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండల కేంద్రంలో అకాల వర్షాలకు మొక్కజొన్న పంటలు నేలకొరిగి,దెబ్బతిన్నాయి సదాశివనగర్ మండల కేంద్రం తో పాటు బొంపల్లి, తిమోజి వాడి, తుక్కోజి వాడి,తీర్మాన్ పల్లి గ్రామాలలో వడగళ్ల వాన వల్ల నేలకొరిగి తీవ్ర నష్టాన్ని రైతులకు కలిగించింది ఆరుంగాలాలు కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే దశలో వడగళ్ల వానలు పడడం వల్ల దాదాపు 100 ఎకరాల్లో పంట దెబ్బతిన్నదని రైతులు తెలిపారు. కళ్ళముందే పంట నేలకు ఒరగడంతో దిక్కుతోచని స్థితిలో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు




మరో 15 నుండి 20 రోజుల్లో కోతకచ్చిన పంట నేలపాలు కావడంతో లక్షలాది రూపాయల నష్టం వాటిలిందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన పంటల సర్వే చేసి పంటలకు నష్టపరిహారం చెల్లించాలని ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు. ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ అధికారులు తక్షణమే పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ మండల రైతులు పాల్గొన్నారు

## గుర్జల్ తాండలో నీటి సమస్య...

### బోరు బావులకు అనుమతి కోసం వినతి



**గాంధారి, మార్చి 24 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలం గుర్జల్ తాండ గ్రామంలో నీటి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో బోరు బావుల తవ్వకాలకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ లబనా సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ ఆధ్వర్యంలో తాండ వాసులు ఫారెస్ట్ రేంజ్ అధికారిణి హేమచందనకు మంగళవారం వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా తాన్ సింగ్ మాట్లాడుతూ, గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, బోరు బావుల తవ్వకాలకు అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. దీనికి స్పందించిన ఫారెస్ట్ రేంజ్ అధికారిణి హేమచందన బోరు బావుల తవ్వకాలకు అనుమతి ఇచ్చినట్లు తాన్ సింగ్ నాయక్ తెలిపారు .అనుమతి లభించడంతో తాండ వాసులు హేమచందనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దసరత్ నాయక్, ఉప సర్పంచ్ ఉదల్ సింగ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం తనిఖీ

### – ఎండకాలానికి ముందస్తు చర్యలు చేపట్టిన సర్పంచ్ అడప శ్యామ్



**కామారెడ్డి రూరల్, మార్చి 24 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని నిర్వహణ, పిల్లలకు అందిస్తున్న ఆహారం, హాజరు తదితర అంశాలను పరిశీలించారు. తనిఖీల భాగంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలని సూచించారు. పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ కుళ్ళిపోయిన గుడ్లు ఇవ్వకూడదని, పోషకాహారం నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పిల్లలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన భోజనం అందించాలని తెలిపారు.అలాగే చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి వచ్చి వెళ్లే సమయంలో సురక్షితంగా పంపించాలని, తల్లిదండ్రులు మరియు సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా, గ్రామంలో ఎండకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు గ్రామంలో పైపులైన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు నిరంతరం నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



## గ్రామ సంఘ భవన నిర్మాణ పూజ

**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 24, బిక్కనూరు (ప్రజా జ్యోతి)**
భిక్కనూరు మండలంలోని కచపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ సంఘ భవన నిర్మాణ భూమి పూజ రామ సర్పంచ్ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, డిసిసి కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు మండల సమైక్య ఏపీఎం సాయిలు,మండల సమైక్య అధ్యక్షురాలు రాజమణి,కార్యదర్శి లక్ష్మి, గ్రామ సంఘం ఓబీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# గంగారం తండా పంచాయతీ సెక్రెటరీ సింగోటంకు ఘన వీడ్కోలు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మార్చ్. 24**

ఇందల్వాయి మండలంలోని గంగారాం తాండ గ్రామపంచాయతీ సెక్రటరీగా నాలుగున్నర సంవత్సరాలుగా సేవలందించి నా సింగోటం బదిలీపై జోగులాంబ గద్వాల జిల్లా వెంకటాపురం కు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయనకు బావదేక భరితమైన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. తన పదవి కాలంలో సింగోటం గ్రామంలో పేద నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి ప్రభుత్వ పథకాలను అందరికీ చేరేలా కృషి చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సత్వ రమే పరిష్కరించడంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారని కొనియాడారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సేవలు అందించిన సింగోటం గ్రామ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని గ్రామ పెద్దలు తెలిపారు. బదిలీపై వెళు న్నప్పటికీ ఆయన చేసిన సేవలను గ్రామస్తులు ఎప్పటికీ గుర్తుంచుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సింగోటంకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనకు భవిష్యత్తులో ఎల్లప్పుడూ మంచి జరగాలని ఆకాంక్షించారు కొత్త ప్రాంతంలో కూడా ఇదే విధంగా ప్రజాసేవలో ముందుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ ఉప సర్పంచ్ ధూమ మాజీ



సర్పంచ్ బలరాం గోవర్ధన్ నరేందర్ గణేష్ అంగన్వాడి టీచర్ రాధిక మమతా బుజ్జి సుధారాణి తదితరులు పాల్గొన్నారు

# పంది మాంసంతో వ్యక్తి పట్టివేత.. వన్యప్రాణి చట్టం కింద కేసు నమోదు

**పెద్దపులి సంచారం... అటవీ ప్రాంతాల్లో జాగ్రత్తలు పాటించాలి**

**నిజామాబాద్ రూరల్: మార్చి, 24 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోనిన్యావనందిగ్రామపంచాయతీ పరిధిలోని నారాయణపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి గంగాధర్ పంది మాంసంతో మంగళవారం పట్టుబడినట్లు సిరికొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె. నర్సింగ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనపై 1972 వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.వన్యప్రాణులను వేటాడడం, చంపడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఇక సమీపంలోని కమ్మర్పల్లి రేంజ్ పరిధిలో సోమవారం రాత్రి నుంచి పెద్దపులి సంచారం ఉన్నట్లు సమాచారం అందిందని తెలిపారు. ప్రజలు సాయంత్రం వేళల్లో ఒంటరిగా అటవీ ప్రాంతాల్లో, పొలాల వద్ద తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పొలాల చుట్టూ కరెంట్ తీగలు ఏర్పాటు చేయవద్దని,



వన్యప్రాణులు మరియు పులులను రక్షించడం మన అందరి బాధ్యత అని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

# కార్మికులకు భీమా సౌకర్యం కల్పించాలి

**మోర్తాడ్ మార్చ్ 24(ప్రజా జ్యోతి)**

ప్రతీ కార్మికుడికి తప్పనిసరిగా బీమా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై వుంటుందని ఆర్మూర్ డివిజన్ సబ్ కలెక్టర్ అభిగ్యన్ మల్వియా అన్నారు. మంగళవారం మోర్తాడులో గల రెండు ఇటుక బట్టీల ను సందర్శించి అందులో పనిచేయుచున్న కార్మికుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు మరియు అనుబంధ రంగాలలో పనిచేసే కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు గురించి అవగాహన కల్పించారు. ప్రతీ కార్మికుడికి బీమ తప్పనిసరిగా వుండాలని అన్నారు. కార్మికులు ఇన్సూరెన్స్ చేసుకునే విధానంపై అవగాహనా కల్పించి, ప్రభుత్వం అందచేసే ఇతర ఆర్థిక సౌకర్యాలు గురించి వివరించారు. ఇటుక బట్టి పరిసర ప్రాంతాలలో కార్మికుల కోసం తప్పనిసరిగా మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశించారు. అంతే కాకుండా ప్రతి వారం ఆరోగ్య శిభిరాలు నిర్వహించి హెల్త్ చెకప్ చేయాలని అన్నారు. ఈయన వెంట



మోర్తాడ్ తహసిల్దార్ చెలుకల కృష్ణ మరియు ఆర్ ఐ రంజిత్ కుమార్ మరియు గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రతతో నీటి తొట్టిల్లో చిన్నారుల స్నానాలు

**చెరువులు, కుంటలు వద్ద ప్రమాదం -- ఎస్సై రామకృష్ణ హెచ్చరిక**

**నిజామాబాదు రూరల్: మార్చ్, 24 (ప్రజా జ్యోతి )**

సిరికొండ మండల కేంద్రంలో ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది. మండుతున్న ఎండలను తట్టుకోలేక చిన్నారులు గ్రామంలోని నీటి తొట్టిలోకి దిగి స్నానాలు చేస్తూ చల్లదనం పొందుతున్నారు. అయితే ఈ చర్యలు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సిరికొండ ఎస్సై జె. రామకృష్ణ మాట్లాడుతూ చెరువులు, కుంటలు, బావులు, వాగులు వంటి నీటి వనరుల్లోకి దిగడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. లోతు తెలియని ప్రదేశాల్లోకి వెళ్లడం వల్ల అనర్థాలు సంభవించే అవకాశముందని సూచించారు.ఏప్రిల్ 23 నుండి పాఠశాలలకు సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు బయట తిరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పిల్లలు చెరువులు, కుంటలు, వాగులు, నీటి గుంతల వద్దకు వెళ్లకుండా కట్టడి చేయాలని, వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశమున్నందున తల్లిదండ్రులు, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్





**మెండోరా: మార్చి /24 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా ప్రమాణాలు, విద్యార్థినుల వసతి సదుపాయాలు, భోజన నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.

విద్యార్థినులతో మాట్లాడిన ఆయన, వారి చదువుపై ఆసక్తి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సిబ్బందికి విద్యా నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్.ఓ పద్మ , అధ్యాపక బృందం , సిబ్బంది పాల్గొన్నారు.

# తాగి నడిపిన వారికి జైలు శిక్ష



**మోర్తాడ్ మార్చ్ 24(ప్రజా జ్యోతి)**

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి ఆర్మూర్ న్యాయమూర్తి జైలు శిక్ష విధించినట్లు మోర్తాడ్ ఎస్ ఐ రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు తెలిపారు. ఇటీవల తనిఖీలు నిర్వహించిన సమయంలో మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురు వ్యక్తులను ఆర్మూర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నెల్లి సరళ రాణి ముందు హాజరు పరుచామని, నాలుగు రోజుల జైలు శిక్ష విధించారని ఆయన తెలిపారు. ఎవరు కూడ తాగి వాహనాలు నడుపవద్దని ఆయన కోరారు.

# విద్యుత్ సమస్యలపై వినతి

**నిజామాబాద్ రూరల్: మార్చి, 24 (ప్రజా జ్యోతి):**

సిరికొండ మండలం న్యావనంది గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు మంగళవారం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సీ పీవీ రాజేశ్వర్ రావు, డిచ్పల్లి డిఈ అర్చంద్ నాయక్, టెక్నికల్ డీఈ అల్జాపూర్ శ్రీనివాస్‌లను కలిసి గ్రామంలో ఉన్న సమస్యలను వివరించారు. దీనికి స్పందించిన అధికారులు త్వరలోనే న్యావనంది గ్రామంలోని విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకుడు మామిడి కింది మహిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మామిడి కింది మహిపాల్, హాజీ భాయ్, సలీం భాయ్ తదితరులు పాల్గొన్నారు.

